**వనితాలోకం :**

# సెలవుల్లో....

**'విశ్వామిత్ర'**

మా మావయ్య కూతురు ఉమ మహా బద్ధకస్తురాలు. నేనోసారి సెలవులకి అక్కడికి వెళ్ళినప్పుడూ, సెలవుల్లో వున్న ఉమ నన్ను, 'ఈ సెలవుల్ని మరిచిపోలేనట్టుగా వుండే పనేదైనా చెప్పు' మంది. అంటే ఉమ వుద్దేశం, హాయిగా గడిచిపోయే ఆ సెలవుల్ని మరిచిపోకుండా వుండగలిగేట్టు చెయ్యాలి. నాకో ఆలోచన పోయింది. 'సరేగానీ, మరి నేను చెప్పినట్టు చేస్తావా?' అన్నాను. 'ఓ' అంది, నేనేదో చిన్న పనే చెప్తాననుకొని.

'చివరిదాకా నే చెప్పినట్టు చేస్తే చివరికి అంత గొప్పపని చేసినందుకు నువ్వే ఆశ్చర్యపోతావు' అన్నాను ఉమని ప్రోత్సహిస్తూ.

సహజంగా ఉమకి ఆశ పుట్టింది. ఆ ఆశని పెంచి పోషించాల్సిన బాధ్యత నాదైంది. నేను చెప్పినట్టల్లా చేస్తానన్న ఉమని మొట్టమొదట తన పుస్తకాల రాక్‌ని జాగ్రత్తగా సద్దుకోమన్నాను. నేనామాట అనగానే సెలవుల్లో కూడా పుస్తకాలు గొడవేనా? అన్నట్టు'నావంక చూసింది గానీ మళ్ళీ నేను చెప్పిన మాటలు జ్ఞాపకంవొచ్చి అతి కష్టం మీద ఆ పుస్తకాలన్నీ జాగ్రత్తగా సర్దింది.

నిజంగా ఆ సద్దటంచూస్తే నాకే ఆశ్చర్యం వేసింది. కానీ ఉమ మాత్రం అకోం పట్టించుకోలేదు. నా మెప్పుకోసం, తద్వారా నేను చెప్పిన గొప్పపనిని, తనచే చేయించబడటంకోసం, చేసిన పనిగా మాత్రమే చేసింది. కానీ తర్వాత అందులో వున్న అందాన్ని నేను చెప్పిన తర్వాత చూసి నిజమేనని ఒప్పుకొంది.

తర్వాత ఏవో చిన్న చిన్న పన్లు నాక్కావల్సినవి అన్నీ చేయించుకుంటూ వుండేవాడిని. ప్రతి పనికీ ఉమ నన్ను ఎంతో అనుమానించేది గానీ, ఓ రహస్యాన్ని నేను గుప్పిట్లో మూసిపెట్టి, అదేదో తనకి ఒక్కసారిగా చూపస్తాననే రకం ఆశతో ఏం చెప్పినా చేసేది.

రేడియో బల్లమీద క్లాత్‌కి ఓ డిజైన్ ఇచ్చి ఎంబ్రాయిడరీ పని చేయమన్నా. ఆ డిజైన్ చూసి, అమ్మో ఇంత పెద్ద డిజైనే అందిగానీ, నేను తగ్గకపోవటంవల్ల ఎప్పుడు పూర్తయిపోతుందా అనే దృష్టితోనే గబగబా కుట్టి ఓ రెండురోజుల్లో నాముందు పడేసింది. మళ్ళీ ఓ రెండు రోజులుపోయాక ఉమకి రీడింగ్ రూమ్ వాకిలికి ఓ కర్టెన్ డిజైన్ ఇచ్చి జాగ్రత్తగా కుట్టాలన్నా. ఈసారి కుట్టటానికి బాధపడ్లేదు గానీ, చివరిదాకా ఇలాగే చేయించి చివరికి తనచేత చేయిస్తానన్న ఆ గొప్పపనేదో చేయించకుండా నే వెళ్లిపోతానేమోనని భయపడ్డది. కానీ నేను మళ్ళీ ఆశని జ్ఞాపకంచేసి నోరూరించేటప్పటికీ మాట్లాడ్లేదు.

ఆ పని పూర్తయ్యేటప్పటికే, సెలవులు ఇంకా రెండురోజులు మాత్రమే మిగిలినయ్. అప్పటివరకూ కూడా ఉమచేత నేను చేయిస్తానన్న గొప్పపనిని గురించి, నేనేం మాట్లాడకపోవటంవల్ల ఉమకి కోపం వొచ్చింది అప్పుడు నేను చెప్పాను. గొప్పపని చేయటానికి ఎంతో ఎక్కువ కాలం అవసరంలేదని, ఇంకా కావాలంటే ఓ ఉదాహరణ చెప్పనాఅని అడిగాను.

'చెప్పు' అంది.

'ఓ సైంటిస్టు ఏదో ఓ పదార్థం కనుక్కోటానికి ఏవేవో రసాయనిక పదార్థాలు ఎన్నో కలిపి వేడిచేసి, ఎంతోకాలం బాధపడ్డాట. చివరికి ఓసారి అలాగే వేడిచేస్తూ తనేదో పనివుండి, అదిచేసుకుంటూ, ఓ కుర్రాణ్ణి అక్కడపెట్టి, ప్రతి ఐదు నిముషాలకీ టెంపరేచర్ నోట్ చేస్తుండరా అనీ, ఆ థర్మామీటర్‌తోనే కొంచెంగా కలుపుతూండమనీ చెప్పాట్ట. కాసేపటికి ఆ కుర్రాడు, అలా ఆ థర్మామీటర్‌తో కలుపుతుండగా ప్రమాదవశాత్తు ఆ థర్మామీటర్ పగిలి, అందులోని పాదరసం కొస్తా ఆ పాత్రలో పడిందట. అప్పుడా కుర్రాడు పరుగెత్తుకుపోయి ఆ సైంటిస్‌తో చెప్పగానే ఆయనొచ్చి చూశాట్ట-ఏముంది. అందులో అంతకాలంగా ఆయన కనుక్కోవాలనుకున్న పదార్థమేదో తయారై వుందిట....'

అంతదాకా సీరియస్‌గా ఉంటున్న ఉమ మొహంలో ఆ చివ్వరి వాక్యంతో చిరునవ్వు మెరిసింది.

ఆలవకాశం చూసుకొని 'చూశావా? ఆ సైంటిస్టు, 'అంతకాలం కష్టపడితేమాత్రం ఏం ఫలముంది – అసలు కిటుకు తెలిస్తే, ఎంతసేపు?' అన్నాను.

'నిజమే—!' అంది ఉమ ఒప్పుకుంటున్నట్టు. అదివిన్న తర్వాత ఉమకి నామీద గురి మరీ ఎక్కువైంది నే నేపని చెప్పినా తప్పకుండా చేసేది.

ఆరోజు ఉమ కాలేజీ తెరిచారు. నేను ఆరోజే మావూరు బైల్దేరాను నేను బైల్దేరబోతుండగా ఉమ కాలేజీనుంచీ వొచ్చింది. నా ప్రయాణ సన్నాహం చూసి ఆశ్చర్యపోయింది. ఆ క్షణంలో ఉమ మొహంలో వున్న భావం నాకర్థమైంది. తనచేత చేయిస్తానన్న ఓ గొప్పపనిని చేయించకుండానే నేను వెళ్ళిపోతున్నానని ఉమకి కోపం.

కోపంగానే తన గదిలోకి వెళ్ళి, పుస్తకాన్ని సద్దివున్న రాక్‌లో ఓచోట పడేసింది. వెనకనే నేనువెళ్ళి,

'ఉమా, నీచేత చేయించిన ఓగొప్పపనిని చెప్పనా?' అన్నాను.

'ఏమిటది?' అంది, ఆశ్చర్యంతో మొహాన్ని నావైపు తిప్పకుండానే.

'నువ్వు కనుక్కోలేవా?' అన్నాను.

'చెప్పరాదూ?' అంది కోపాన్ని పూర్తిగా వొదిలించుకోలేక.

'ఎప్పటికీ' ఇప్పటికీ నిలో లేదా లేదంటావా?' అన్నాను.

'ఎప్పటికీ, ఎప్పటికీ?' అంది.

'సెలవుల ముందుకీ, సెలవుల తర్వాతకీ' కాసేపు ఆలోచించి ఒప్పుకోకుండా వుండలేక 'వుంటే?' అంది.

'బద్ధకాన్ని వొదిలించుకోలేని వాళ్ళని అడుగు, అదెంత గొప్పపనో!' అని మెల్లిగా నేను వెనక్కి తిరిగాను.

ఉమ కాసేపు అలాగే కూర్చుని ఆలోచించింది. రేడియోబల్లమీద తను కుట్టిన రంగు పూలూ, వాకిలి కర్టెన్ మీదవున్న


## రవి టాయ్‌లెట్స్

అందముకు,
వర్ఛస్సుకు




సోల్ ఏజంట్లు:—
ది న్యూ స్టార్ & కో., మద్రాసు 21.

## ★ సెలవుల్లో.... ★

నెమలి దంపతులూ ఉమ దృష్టిపథంలో మెరిసి నయ్యాను కొంటాను. వెంటనే లేచి, వెళ్ళిపోబోతున్న, నాదగ్గిరికొచ్చి వాకిలి కర్టెన్ని మెలి పెడుతూ,

నిజమే బావా, అవన్నీ నేను సెలవుల్లోనేగా చేసింది. ఆ సెలవుల్ని ఈ రెండు విధాలుగా మరిచిపోలేను - నీకు థ్యాంక్స్ అంది.

ఉమ వొదిలిన వాకిలి కర్టెన్ మడతలు విడి, నెమలి దంపతులు మామూలుగా నిలిచినయ్.

'మరి నే వెళ్లొస్తా -' నని సెలవుతీసుకున్నా. ★

